

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 49 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 19, జనవరి 2026 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# హనీట్రాప్‌లో.. పడ్డావా అంతే..




## ఆస్తులే కాదు.. ప్రాణాలు విడవాల్సిందే

మౌర్యుల విషకన్యల నుంచి ప్రపంచ యుద్ధాల మాత్ర ఏజెంట్ల వరకు..

మాత్ర, స్టాసీ ఏజెంట్లు.. రహస్యాలు లాగేసిన భయానక కథలు..

ఇన్‌స్టా, వాట్సాప్, డేటింగ్ యాప్‌లలో వల వేస్తున్న ముఠాలు

కరీంనగర్ భార్యాభర్తల దందా: 100 మందిని నగ్న వీడియోలతో బ్లాక్‌మెయిల్

చేవెళ్ల యోగా గురువు ట్రాప్: రూ.50 లక్షలు తీసుకుని రూ.2 కోట్లు డిమాండ్

కర్ణాటకలో 48 మంది నేతలపై హనీ ట్రాప్ ఆరోపణలు.. దేశ భద్రతకు ముప్పు

తెలియని వాళ్లతో స్నేహం చేయకండి.. లిఫ్ట్ అడిగే అమ్మాయిలతో అప్రమత్తంగా ఉండాలంటూ పోలీసుల హెచ్చరికలు

టీజీసీఎస్‌బీ 'హనీ పాట్'తో కౌంటర్ దాడి


బాధితులకు భరోసా.. ఫిర్యాదు చేస్తే పేరు గోప్యం

ఈ పెనుభూతం నుంచి బయటపడండి..

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ

హనీ ట్రాప్ డిజిటల్ యుగంలో పెను భూతంగా మారింది... ఆస్తులు కాదు, ప్రాణాలు కూడా విడవాల్సి వస్తుందని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ అన్నారు. రాజుల కాలం నుంచి ఇప్పటి సోషల్ మీడియా యుగం వరకు హనీ ట్రాప్ ఒకే ఊబిలో ఎందరినో ముంచెత్తింది. మౌర్యుల కాలం విషకన్యల నుంచి... ప్రపంచ యుద్ధాల్లో మాత్ర ఏజెంట్ల వరకు... ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, డేటింగ్ యాప్‌లలో వల వేస్తున్నారు.. తాజాగా కరీంనగర్ భార్యాభర్తలు గలీజ్ దందాకు నడిపారు. ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లో అమ్మాయిల పేరుతో వల వేసి... 100 మందికి పైగా మోసం చేసి, నగ్న వీడియోలతో బ్లాక్‌మెయిల్! భర్త కెమెరామెన్‌గా పని చేసి కోట్లు దోచుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేశారు. చేవెళ్లలో ప్రముఖ యోగా గురువు మిట్ట వెంకట రంగారెడ్డిపై హనీ ట్రాప్. ఇద్దరు మహిళలను అనారోగ్యం పేరుతో ఆశ్రమంలో చేర్చి... స్పై కెమెరాలతో వీడియోలు తీసి రూ. 2 కోట్లు, భూమి డిమాండ్ చేశారు.. గోల్కొండ పోలీసులు 5 మందిని అరెస్ట్ చేశారు. మెట్‌పల్లి (జగిత్యాల)లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ధనవంతులను టార్గెట్ చేసి మహిళలతో నగ్న వీడియోలు చేయించి బ్లాక్‌మెయిల్ చేశారు.. ప్రధాన నిందితుడు కోరుట్ల రాజ్‌కుమార్ (బీజేపీ ఎంపీ అనుచరుడిగా పేరు). ముగ్గురు అరెస్ట్, మరికొందరు పరారీలో ఉన్నారు.. మ్యాట్రిమోనీ సైట్‌లలో జీవిత భాగస్వామి కోసం వెతికే పురుషులను టార్గెట్ చేసి బిట్‌కాయిన్, స్టాక్ ట్రేడింగ్ పేరుతో కోట్లు మోసం. హైదరాబాద్‌లో ఇలాంటి కేసులు పెరిగిపోతున్నాయి. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (౧+జూబీ) ఇప్పుడు "హనీ పాట్" పేరుతో కొత్త కార్యక్రమం చేపట్టింది. హనీ ట్రాప్ ముఠాలను పట్టుకోవడానికి ఐఐఐటితో కలిసి స్పెషల్ హబ్ ఏర్పాటు చేస్తున్నారు. తెలియని వాళ్లతో స్నేహం చేయకండి... డేటింగ్/మ్యాట్రిమోనీ యాప్‌లలో వీడియో కాల్స్‌కు జాగ్రత్త.. లిఫ్ట్ అడిగే అమ్మాయిలతో అప్రమత్తంగా ఉండండి.. ఏమైనా ట్రాప్‌లో పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయండి.. బాధితుల పేర్లు గోప్యంగా ఉంచుతారు. హనీ ట్రాప్ కేవలం మోసం కాదు... ఇది మానసిక హత్య.. మీరు జాగ్రత్తగా ఉంటేనే సమాజం బాగుంటుందని డాక్టర్ బరిగెల శివ సూచించారు. - హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

2

### తెలంగాణ నర్సింగ్ విద్యార్థులకు గ్లోబల్ అవకాశాలు

భాషా శిక్షణపై సీఎం ప్రకటన

ఖమ్మం, 18 జనవరి 2026(జై భీమ్ న్యూస్)

తెలంగాణలో నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు విదేశాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా జపాన్, జర్మనీ దేశాల్లో నర్సింగ్ రంగానికి ఉన్న అధిక డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, నర్సింగ్ విద్యతో పాటు జపనీస్, జర్మన్ భాషల శిక్షణను కూడా అందించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ కళాశాల, మద్దులపల్లి మార్కెట్ యార్డ్, నర్సింగ్ కాలేజీని కూడా ఆయన ప్రారంభించారు. విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని సీఎం పేర్కొన్నారు. విద్య, ఆరోగ్య రంగాలను ప్రభుత్వ ప్రాధాన్య రంగాలుగా తీసుకుని మౌలిక వసతుల అభివృద్ధి, నాణ్యమైన శిక్షణపై దృష్టి

- మిగతా 2లో..



# డర్టీ వైన్స్..

(రాహుల్ కశ్యప్)




అరకొరా జాగాలతో సిట్టింగ్ రూమ్ లు..

మల మూత్రాలతో తడిసిన మాకవసరం లేదు

ప్రధాన నగరాల్లో సిట్టింగుల పరిస్థితి

నకిలీ మందులు, ఛీపు లిక్కర్ల దందాను అరికట్టడంలో అధికారుల విఫలం

టెండర్ వేశాం మాకేంటి అమ్ముకో దోచుకో..

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

హైదరాబాద్ నగరంలోని వైన్స్ షాపుల్లో అరకొరా జాగాలతో సిట్టింగులను నిర్వహించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. శుభ్రత లేని సిట్టింగులు ప్రజారోగ్యానికి పెనుముప్పుగా మారుతున్నాయి. కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా డర్టీ వైన్స్ లుగా మారుతున్నాయి. మల మూత్రాలతో తడిసిన ప్రదేశాల్లోనే మద్యం సేవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పేరుకే టాక్స్ పేయెర్స్...లేదయే ఏనాటికి క్లియరెన్స్. నగర శివార్లకే పరిమితం

- మిగతా 3లో..

### మీడియా కథనాల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్న మంత్రి భట్టి విక్రమార్క

నైనీ బొగ్గు గని మైనింగ్ టెండర్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన భట్టి


కొత్తగా టెండర్లు పిలవాలని సింగరేణి యాజమాన్యానికి ఆదేశం

తనపై వచ్చిన ఆరోపణలు కట్టుకథలని తీవ్రంగా ఖండన

దివంగత నేత వైఎస్‌తో ఉన్న స్నేహం వల్లే కొందరు టార్గెట్ చేస్తున్నారని వ్యాఖ్య

టెండర్ నిబంధనలు సింగరేణి నిర్ణయిస్తుందని, మంత్రి కాదని స్పష్టీకరణ

వివరాలు 4లో



### హైదరాబాద్‌లో ట్రాఫిక్ పర్యవేక్షణకు యువ ఐపీఎస్ ఆఫీసర్లు!

వివరాలు 4లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# తెలంగాణ నర్సింగ్ విద్యార్థులకు గ్లోబల్ అవకాశాలు

మొదటి పేజీ తరువాయి

సారిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవడమే లక్ష్యమని, కొత్త ఆసుపత్రులు, విద్యాసంస్థల ప్రారంభం ద్వారా ఆ దిశగా ముందడుగు వేస్తున్నామని అన్నారు. నర్సింగ్ విద్యార్థులకు భాషా శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలపై మార్గదర్శకత్వం అందిస్తామని, రాష్ట్ర యువతకు గ్లోబల్ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# మోడీ ప్రజావ్యతిరేక విధానాలను ఖండించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి**




**హన్మకొండ, 18 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కార్యాలయం రాంనగర్‌లోని సుందరయ్య భవనంలో హనుమకొండ సౌత్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం దూడపాక రాజేందర్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్మికులు, కర్షకులు, మధ్యతరగతి పేదల ప్రయోజనాలకు విరుద్ధంగా విధానాలు అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. అధికారంలోకి రాకముందు "డిజిటల్ ఇండియా", సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, "భారత్ వెలిగిపోతుంది" వంటి హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. నల్లధనం పేరుతో నోట్ల రద్దు వంటి తప్పుడు వాగ్దానాలతో ప్రజలపై భారాన్ని మోపారని, పాత చట్టాలను మార్చుతూ గ్రామీణ-పట్టణ పేదలు, రోజువారి కూలీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ వందరోజుల ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం, కార్మికుల హక్కులను కాలరాసే 29 లేబర్ కోడ్లను అమలు చేయడం, రైతు వ్యతిరేక చట్టాలు తీసుకురావడం వంటి చర్యలు ప్రజావ్యతిరేకమని తెలిపారు. పర్యావరణ రక్షణ పేరుతో ప్రభుత్వ సంస్థలు, ఆస్తులు, సేవారంగాలను ప్రైవేట్ కార్పొరేట్లకు అప్పగిస్తూ ప్రభుత్వ బీమా-సేవారంగాన్ని దివాల దిశగా నడిపిస్తున్నారని ఆరోపించారు. "వికసిత్ భారత్" నినాదంతో మధ్యతరగతి పేదలపై తీరని అన్యాయం జరుగుతోందని అన్నారు. మతం, కులం, ప్రాంతం పేర్లతో పాటు ఎస్ఐఆర్, ఏఐ వంటి నినాదాలతో ప్రజలపై ఒత్తిళ్లు పెంచుతూ జీవనోపాధికే ముప్పు తెస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకొని, రాబోయే పోరాటాలకు ముఖ్యంగా యువత సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్‌తో పాటు కార్యకర్తలు బొల్లారం సంపత్, ఆలకుంట మల్లయ్య, చెరుపెల్లి కుమారస్వామి, సప్పిడిమనోహర్, నేతగాని భారతి, ఎండి. రజియా, నగర కంటి సుకర్ణ, శ్వేత, స్రవంతి, పాలకొండ శ్రీకాంత్, పొట్లపల్లి రాజు, తుపాకుల సుధాకర్, రేణిగుంట్ల చందర్, అనిల్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రైవేట్ స్కూల్ ఫీజులకు కళ్లెం... త్వరలో కొత్త చట్టం

**ప్రైవేట్ స్కూల్ ఫీజుల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు**

**రెండేళ్లకు ఒకసారి 8 శాతం ఫీజు పెంపునకు ప్రతిపాదన**

**ప్రభుత్వ నిర్ణయంపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అభ్యంతరం**

**త్వరలో కేబినెట్ ముందుకు ఫీజుల నియంత్రణ బిల్లు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**




తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సామాన్య తల్లిదండ్రులపై భారం తగ్గించే లక్ష్యంతో రెండేళ్లకు ఒకసారి కేవలం 8 శాతం మాత్రమే ట్యూషన్ ఫీజు పెంచుకునేలా విధివిధానాలు ఖరారు చేసింది. ఈ మేరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి కసరత్తు చేస్తోంది. ఈ అంశంపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల మేరకు విద్యా కమిషన్ "తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు-2025"ను సిద్ధం చేసింది. పురపాలక ఎన్నికల తర్వాత జరిగే కేబినెట్ సమావేశంలో ఈ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. నిబంధనల ప్రకారం, 8 శాతం కంటే ఎక్కువ ఫీజు పెంచాలనుకుంటే, ప్రభుత్వం ఏర్పాటు చేసే రాష్ట్రస్థాయి కమిషన్ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అయితే, ప్రభుత్వ ప్రతిపాదనను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఏటా ద్రవ్యోల్బణం 5-6 శాతం పెరుగుతోందని, టీచర్ల జీతాలు, భవనాల అద్దెలు ఏటా పెరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో రెండేళ్లకు ఒకసారి 8 శాతం పెంపు ఏమాత్రం గిట్టుబాటు కాదని స్పష్టం చేస్తున్నాయి. ఉన్నత విద్యా సంస్థల మాదిరిగా పాఠశాలల్లో యాజమాన్య కోటా వంటి అదనపు ఆదాయ మార్గాలు ఉండవని వారు గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్లుగా ఏటా ఫీజులు పెంచుకునే అవకాశం కల్పించాలని యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంపై చర్చించేందుకు త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘంతో ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు భేటీ కానున్నారు. అటు తల్లిదండ్రులకు ఉపశమనం, ఇటు విద్యాసంస్థల మనుగడ మధ్య ప్రభుత్వం ఎలాంటి మధ్యేమార్గం కనుగొంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# హనీ 'ట్రాప్'లో పడ్డావా అంతే..!

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

రాజుల కాలం, ప్రపంచ యుద్ధాలు, దేశ పోరాటాలు దాటి డిజిటల్ యుగంగా మారిన పెనుభూతం... సమాజంలో ఎంతటి వారినైనా బురిడీ కొట్టించాలంటే హనీ ట్రాప్ ఒక పావులాంటిది. సమయాన్ని బట్టి ప్రాణాలే కాదు, రాజ్యాలను కూడా కూల్చేస్తుంది. మెత్తగా మాట్లాడుతారు కవ్విస్తారు, అందాలతో ఎర వేస్తారు, కైపులో దింపుతారు.కోట్లు కొల్లగొడతారు. ఇవ్వకపోతే బెదిరిస్తారు. పరువు తీస్తామంటారు. రాజుల కాలం నుండి నేడు ఎంతో మంది పరిశ్రామిక వేత్తలు, ఎమ్మెల్యేలు ఈ ఊబిలో పడిన సంఘటనలు ఎన్నో ఎన్నెన్నో. ఓయోలే అడ్డాగా గలీస్ దందాకు దిగుతున్నారు. డిజిటల్ యుగంలో మరి విపరీతం గా ప్రభావితమై ఎన్నో ప్రాణాలను భలి తీసుకుంది. శారీరక సంబంధాలను ఆయుధంగా మార్చుతూ కోట్లు కోళ్లగొడుతున్నారు. అదే హనీ ట్రాప్ నేడు డిజిటల్ యుగంలో పెనుభూతంగా మారింది. ఆడవాళ్లను ఎరగా వేసి ఎన్నో దుష్చర్యలకు పాల్పడుతున్నారు. ఈ కాలంలో ఈజీ మనీ కోసం ఎంతో మంది అడ్డదారులు తొక్కుతున్నారు.

**అసలు ఈ హనీ ట్రాఫ్ ఎలా మొదలైందంటే..**

మౌర్యుల కాలంలో విషకన్యలను గూఢచారులుగా వాడేవారని పరిశోధకులు చెబుతున్నారు. పురాతన కాలం చరిత్రను పరిశీలిస్తే మహిళల ద్వారా రహస్య సమాచారం రాబట్టడం పురాతన ఉందనే విషయం స్పష్టమవుతుంది. గూఢచర్యానికి ఎలాంటి మహిళలను ఉపయోగించారో అర్థశాస్త్రంలో పూర్తిగా పేర్కొన్నారు. ఆట పాటలతో కవ్వించే వారిని గూఢచారులుగా నియమించేవారని ఆ పుస్తకంలో రాశారు. ఇదే రీతినా మౌర్యుల కాలంలో 'విషకన్యల'ను కూడా ఉపయోగించేవారని కొందరు పరిశోధకులు చెబుతున్నారు.

**ప్రపంచ యుద్ధలాల్లో హనీ ట్రాప్..**

ప్రపంచయుద్ధాలలోనూ ప్రత్యర్థులను ఓడించడానికి ఈ హనీ ట్రాప్ ఎంతగానో ఉపయోగించారు. అలాంటిది భారత్ లో ఇటీవల కాలంలో తరచూ వినపడుతోంది. భారత సైనికులకు, అధికారులకు 'వలపుల వల' విసిరి వారి నుంచి 'రహస్య' సమాచారాన్ని రాబడుతున్నారనే వార్తలు మనం చూస్తూనే ఉన్నాం. పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ సంస్థ ఐఎస్ఐ పన్నిన 'హనీ ట్రాప్'లో పడి భారతదేశానికి సంబంధించిన 'రహస్య' సమాచారాన్ని ఆ దేశానికి ఇచ్చారనే ఆరోపణల మీద గతంలో ఒక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం విధితమే. ఇలా 'వలపుల వల' వేసి రహస్య సమాచారం సేకరించడం అనేది ఎంతో కాలంగా ఉన్నదే. రెండో ప్రపంచయుద్ధం సమయంలోనూ శత్రు దేశాల యుద్ధవ్యూహాలు తెలుసుకునేందుకు హనీ ట్రాప్ ఏజెంట్లను ఉపయోగించారు. కొందరు లైంగిక సంబంధాలు పెట్టుకోవడం ద్వారా రహస్య సమాచారాన్ని బెట్టి సేకరించేవారు. ప్రముఖ ఫ్రెంచ్ రాజకీయ నాయకులు, అధికారులతో లైంగిక సంబంధాలు పెట్టుకోవడం ద్వారా ఆ దేశ రహస్య సమాచారాన్ని ఆమె సేకరించి జర్మనీకి పంపేవారనే ఆరోపణలు ఉన్నాయి. విచారణలో దోషిగా తేలడంతో 1917లో ఆమెకు మరణశిక్ష విధించారు. రెండో ప్రపంచయుద్ధంలో పురుషులు ఎక్కువగా చనిపోవడంతో ఒంటరి మహిళల సంఖ్య బాగా పెరిగిపోయింది. ఇలాంటి వారు జర్మనీ ప్రభుత్వ కార్యాలయాల్లో అధిక సంఖ్యలో పని చేస్తూ ఉండే వారు. ఇలా వెస్ట్ జర్మనీ ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్న ఒంటరి మహిళలను ఈస్ట్ జర్మనీ టార్గెట్ చేసింది. అందమైన అధికారులతో 'స్టాసీ' అనే ఒక ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించింది. ఈస్ట్ జర్మనీ సెక్యూరిటీ సర్వీసెస్. ఈ అందమైన, తెలివైన నిఘా అధికారులు వెస్ట్ జర్మనీలోకి వెళ్లి అక్కడ పరిశ్రమల్లోనూ, ప్రభుత్వంలోనూ ఉద్యోగాలు సంపాదించేవారు. ఆ తరువాత అక్కడి ఒంటరి మహిళలను ఆకట్టుకుని, వారితో సంబంధాలు పెట్టుకునేవారు. అలా వారి నుంచి రహస్య సమాచారాన్ని సేకరించి ఈస్ట్ జర్మనీకి పంపేవారు.

**నేడు సోషల్ మీడియా వేదికగా హనీట్రాప్..**

ఇంటర్నెట్, సోషల్ మీడియా యుగంలో హనీ ట్రాప్ కూడా తన నూతన రూపం దాల్చుతూ వెళ్తుంది. కొందరు ఈజీ మనికోసం, చేస్తుంటే మరికొందరు ఆర్థిక సమస్యల వలయం నుండి బయట పడటానికి ఈ పద్ధతిని అవాలంభిస్తున్నారు. ఫేస్‌బుక్, ట్విటర్, ఇన్‌స్టాగ్రాం, వాట్సాప్... వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా నేడు హనీ ట్రాప్ కార్యకలాపాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇలా హనీ ట్రాప్‌కు పాల్పడే వాళ్లకు ఎక్కువగా అమ్మాయిల పేరుతో, ఫొటోలతో సోషల్ మీడియాలో ఖాతాలు తెరుస్తారు. ఆ తరువాత తామ టార్గెట్ చేసే వ్యక్తులను ఫాలో కావడం ప్రారంభిస్తారు. వారితో స్నేహం చేస్తూ, ప్రేమించినట్లు నటిస్తూ... లైంగిక ప్రలోభాలకు గురి చేస్తూ మోసం చేసేందుకు, రహస్య సమాచారం లాగేందుకు ప్రయత్నిస్తున్నారు.దేశాల విషయంలో అయితే సైన్యానికి సంబంధించిన లేదా దేశ భద్రతకు సంబంధించిన రహస్య సమాచారం లాగొచ్చు. భారత్‌లో పెరుగుతున్న కేసులు కొంత కాలంగా భారత్‌లో ఇలాంటి 'హనీ ట్రాప్' కేసులు పెరుగుతున్నాయి. భారత సైన్యం, వైమానికదళంలో 2015 నుంచి 2017 మధ్య అయిదు కేసులు నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం రాజ్యసభకు తెలిపింది. పాకిస్తాన్ హనీ ట్రాప్‌లో పడి దేశ రహస్యాలు వెల్లడించారంటూ ఈ ఏడాది జూన్‌లో ఒక సైనికున్ని అరెస్ట్ చేశారు. పాకిస్తాన్‌కు చెందిన అమ్మాయి ట్రాప్‌లో ఆ సైనికుడు పడినట్లు ఇండియా టుడే రిపోర్ట్ చేసింది. 2019లోనూ ఇలా హనీ ట్రాప్‌లో పడి పాకిస్తాన్‌కు కీలక సమాచారం వెల్లడించారనే ఆరోపణలతో జైసల్మేర్ రెజిమెంట్‌లోని ఒక జవాన్‌ను రాజస్థాన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇలాంటి కేసులోనే కేంద్ర విదేశాంగ శాఖలో డ్రైవర్‌గా పని చేసే ఒక వ్యక్తి ఢిల్లీ పోలీసులు గతంలో అరెస్ట్ చేశారు.

**సోషల్ మీడియా ముసుగులో హనీ ట్రాప్..**

వ్యక్తుల విషయంలో అయితే 89 ఏళ్ల వృద్ధుడితో ఫ్రెండ్ గా మాట్లాడి కోట్లు దోచేసింది ఓ యువతీ. మరో సంఘటనలో టెస్టింగ్ సందేశాలతో మగవారిని ఆకర్షించి భార్యాభర్తలు మోసానికి పాల్పడిన ఉదంతం బయటపడింది. వీరి ట్రాప్ లో వంద మంది మోసపోగా.. రూ.కోట్లలో భార్యాభర్తలు నిలువునా మోసానికి పాల్పడ్డారు. ఈ సంఘటన కరీంనగర్ ప్రాంతంలో జరగ్గా.. హనీ ట్రాప్ సంఘటన సంచలనం రేపుతోంది.ట్రాప్' చేస్తుండగా మోసాలకు పాల్పడుతున్న భార్యాభర్తలు అరెస్టయ్యారు. వీరి బారిన వంద మందికి పైగా బాధితులు ఉండగా.. కొన్ని కోట్ల మేర మోసానికి పాల్పడగా ఈ సంఘటన కరీంనగర్ లో తీవ్ర సంచలనం రేపుతోంది. నగ్న వీడియోలతో బ్లాక్ మెయిల్ చేస్తున్న భార్యాభర్తల బాగోతం బట్టబయలైంది. సోషల్ మీడియా వేదికగా అమాయకులను, వ్యాపారవేత్తలను ఆకర్షించి, వారితో ఏకాంతంగా గడిపిన దృశ్యాలను రికార్డు చేసి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న కిలాడీ దంపతులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు.

**ఇలాంటి ఎన్నో సంఘటనలు..**

సదరు వ్యక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఎమ్మెల్యేలు కూడా ఇదే తరహాలో కర్ణాటక ఎమ్మెల్యేలు ఉండటం విశేషం కర్ణాటకలో మంత్రులు సహా అనేకమందిపై 'హనీ ట్రాప్' (హనీ ట్రాప్) వ్యవహారం అక్కడి రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. అనేక మంది మంత్రులు సహా ముఖ్య నేతలే లక్ష్యంగా ఈ వలపు వల ఘటనలు కొనసాగుతున్నాయని తెలిసింది. జాతీయ స్థాయి నేతలు సహా 48 మంది రాజకీయ నాయకులు ఇందులో బాధితులుగా ఉన్నారంటూ ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో (కర్ణాటక అసెంబ్లీ) తీవ్ర దుమారం రేపాయి. నగరంలో తార్నాక పరిధిలో ముగ్గురు మహిళలు జట్టుగా మారి.. అర్ధరాత్రి లిఫ్ట్ కావాలంటూ ద్విచక్ర వాహనదారులకు మస్కా కొట్టి వారి వద్ద విలువైన వస్తువులు చోరీ చేసి మాయమవుతున్నట్టు పోలీసులు గుర్తించారు. ఓ యువకుడి ఫిర్యాదుతో సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నట్టు సమాచారం. డేటింగ్ యాప్లో పరిచయమైన యువతి.. ప్రభుత్వ ఉద్యోగితో ప్రేమగా మాట కలిపింది. మాదాపూర్లోని హోటల్లో గది బుక్ చేశానంటూ ఆశచూపింది. ముంబయి నుంచి వచ్చేందుకు విమాన టిక్కెట్ల సొమ్ము వసూలు చేసింది. ఆశగా వెళ్లిన అతడు ఇదంతా మోసమని గ్రహించాడు. నగరం నుంచి గోవా వెళ్లిన ఇద్దరు ఐటీ ఉద్యోగులు.. అక్కడ అమ్మాయిలను జత చేస్తానంటూ చెప్పిన ఏజెంట్ మాటలు నమ్మి రూ. 20వేలు నష్టపోయారు. సికింద్రాబాద్ కు చెందిన మంజుల అడ్డదారిలో డబ్బు సంపాదనకు నకిలీ విలేకరి అవతారమెత్తింది. మరో నలుగురితో ముఠా కట్టింది. అమ్మాయిల మోజున్న సరదారాయుళ్ల జాబితా సిద్ధం చేసింది.

చేవెళ్లలో యోగా గురువు వద్దకు శిక్షణ కోసమంటూ రజనీరెడ్డితో కలిసి వెళ్లి అతడి బలహీనతలు గుర్తించారు. రజనితో వలపు వలలో చిక్కేలా చేశారు. ముందుగానే శంషాబాద్లో బుక్ చేసిన హోటలకు అతన్ని తీసుకెళ్లారు. కోరిలో కొన్న స్పై కెమెరా గదిలో అమర్చారు. యోగాగురువు, రజని సన్నిహితంగా మెలిగే దృశ్యాలను అందులో చిత్రీకరించారు. రెండ్రోజుల తరువాత తారామతి బారాదరి రిసార్ట్లో యోగాగురువు, రజని కలిశారు. హోటల్లో ఉన్నప్పుడు ఎవరో వీడియో తీశారని, తన భర్తకు తెలిస్తే చంపుతాడంటూ ఆమె కన్నీరు పెట్టుకుంది. అంతలో అక్కడికి చేరుకున్న మంజుల, అమర్ తదితరులు యోగా గురువును బెదిరించి అతడి ఇంటికి తీసుకెళ్లారు. అదే సమయంలో చెల్లుబాటు అయ్యేలా రూ.25 లక్షల విలువైన 2 చెక్కులు తీసుకున్నారు. మరో రూ.2 కోట్లు, రెండెకరాల భూమి రాసివ్వాలని డిమాండ్ చేశారు. ఎట్టకేలకు గోల్కొండ పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు.

**బాధితుల గోప్యతకు భరోసా..**

సలక్పేట్ ప్రాంతానికి చెందిన ఇద్దరు మహిళలు... 160 మందికి వలపు వల విసిరి రూ.3 కోట్ల వరకు లాగేశారు. ఒక్క బాధితుడే ఫిర్యాదుకు ముందుకు రావటం గమనార్హం. అయిదారు ముఠాలు హనీట్రాప్ చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. యాప్లు, సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ ద్వారా తెలియనివారితో స్నేహాలొద్దని సూచిస్తున్నారు. కారు. ద్విచక్రవాహనాల్లో వెళ్తుంటే లిఫ్ట్ అడిగే కిలేడీలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాధితులు ఫిర్యాదు చేస్తే పేర్లు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇస్తున్నారు.

**వ్యభిచార గృహాల నిర్వాహకులే.. ఓయో లే అడ్డాలు..**

జల్సాలకు అలవాటుపడిన వ్యక్తులు, వ్యబిచార గృహాల నిర్వాహకులే హనీట్రాప్ కేసుల్లో అధికశాతం నిందితులు. మ్యాట్రిమోనీ, డేటింగ్, స్వలింగ సంపర్కుల యాప్లు, సామాజిక మాధ్యమాల్లో నకిలీ పేర్లు, చిరునామా, పాటోలతో చేరుతున్నారు. మహిళలతో పోన్ కాల్స్ చాటింగ్లు చేయించి ముగ్గులోకి దింపుతున్నారు. బాధితులను నగ్నంగా మారమని ఫొటోలు, వీడియోలు తీస్తున్నారు. మహిళతో సన్నిహితంగా మెలిగే సమయాల్లో రహస్యంగా వీడియో తీస్తున్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాడాలి

**అనునిత్యం ప్రజల మధ్యలో ఉండాలి**

**బీఆర్ఎస్ కార్పొరేటర్లకు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపు**

**హన్మకొండ, 18 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లు అనునిత్యం ప్రజల మధ్యలో ఉండి, స్థానిక సమస్యల పరిష్కారానికి కార్పొరేషన్ వేదికగా పోరాడాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఓరుగల్లు నగరానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామని తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో అంతర్గత రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ వంటి మౌలిక వసతుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు. అయితే గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో గ్రేటర్ వరంగల్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతోనే కొనసాగుతున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో కార్పొరేషన్ వేదికగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాల్సిన అవసరం ఉందని, నగరవాసులకు తాగునీరు సక్రమంగా అందేలా చూడాలని సూచించారు. అలాగే పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, స్థానిక మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా కార్పొరేటర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, నిరంతరం అందుబాటులో ఉండే నాయకులను ప్రజలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులుగా ప్రజా సమస్యలపై పోరాడితే ప్రజల నుంచి తప్పకుండా ఆదరణ లభిస్తుందని, సమస్యలు కూడా పరిష్కార దిశగా వెళ్లుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిస్తూ, రానున్న మున్సిపల్ మరియు గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రేటర్ వరంగల్ మేయర్ రిజర్వేషన్ ఖరారైన అంశంపై కూడా సమావేశంలో చర్చ జరిగిందని, మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగరావు, సోదా కిరణ్, ఇమ్మడి లోహిత రాజు, నాయకులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# చిలుకల గుట్టలో అమ్మవారి కుంకుమ బరణిగా విరాజిల్లుతున్న పవిత్ర స్థలం

**మేడారం, 18 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

చిలుకల గుట్టలో ఉన్న ఈ పవిత్ర స్థలం సాధారణ రాయిగా కాకుండా, భక్తుల అపార విశ్వాసంతో అమ్మవారి దివ్యశక్తి ప్రతిబింబించే కుంకుమ బరణిగా విరాజిల్లుతోంది. తరతరాలుగా కొనసాగుతున్న ఆచారం, నమ్మకం, భక్తి భావాల సమ్మేళనంగా ఈ స్థలం ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంది. ఇక్కడికి వచ్చిన భక్తులు తమ కోరికలు నెరవేరాలని, కుటుంబ క్షేమం, ఆరోగ్యం, శాంతి కలగాలని అమ్మవారిని వేడుకుంటూ కుంకుమ సమర్పిస్తుంటారు. ప్రతిరోజూ ఉదయం నుంచే భక్తుల రాకపోకలు కనిపిస్తాయి. ఎవరి మొక్కు వారికికొంతమంది కొత్తగా కుంకుమ పెట్టడం, మరికొంతమంది పాత మొక్కులు తీర్చుకోవడంఇలా నిరంతరం సాగుతుంటుంది. కాలక్రమేణా ఆ రాయి మీద పేరుకుపోయిన కుంకుమతో అది ఒక పవిత్ర బరణిలా రూపాంతరం చెందిందని భక్తుల విశ్వాసం. దృశ్యం అక్కడికి వచ్చే ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని మరింత బలపరుస్తుంది. ఈ స్థలానికి గిరిజన సంస్కృతితో కూడిన ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కూడా ఉంది. ప్రకృతి ఒడిలో, కొండల మధ్య ఉన్న ఈ పవిత్రత భక్తులకు అంతర్ముఖ ప్రశాంతతను కలిగిస్తుంది. ఆడంబరం లేకుండా, ఆర్తి–ఆకాంక్షలతో అమ్మవారిని స్మరిస్తూ జరిపే పూజలే ఇక్కడి ప్రత్యేకత. అందుకే ఈ స్థలం కేవలం పూజా ప్రదేశంగా కాకుండా, నమ్మకంసంస్కృతిఆధ్యాత్మికతలకు ప్రతీకగా నిలుస్తోంది. ఇలాంటి అరుదైన విశ్వాస స్థలాలు మన సంప్రదాయాల గొప్పతనాన్ని, భక్తి భావాల లోతును తరతరాలకు చాటిచెబుతున్నాయి. చిలుకల గుట్టలోని ఈ పవిత్ర కుంకుమ బరణిభక్తుల విశ్వాసానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది.




# డర్టీ వైన్స్..









కావాల్సిన ఈ అక్రమ సిట్టింగ్ రూములు, ఇప్పుడు ప్రధాన కాలనీలు, వాణిజ్య ప్రాంతాల్లోనూ బహిరంగంగా నడుస్తున్నాయి. చెత్త, దుర్వాసన, పరిశు భ్రత లేమితో స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

**ఛీపు లిక్కర్లు, నకిలీ మందులు.. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లే..**

ఒకేసారి టెండర్ దక్కించుకన్న తర్వాత ఏమైతే మాకేంటి అన్నట్లు ఎక్సయిజ్ అధికారుల తీరు ఉంది. ఛీపు లిక్కర్లు మాత్రమే కాదు, నకిలీ మందులు మార్కెట్ లో జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయంటే పట్టించుకునే నాథుడే లేరు. అయితే ఇవన్నీ తెలిసినా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తనట్టు ప్రవర్తిస్తున్నారు. ఎపుడో ఒకసారి చేసే దాడులు కేవలం పేరుకే పరిమితమవుతున్నాయని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**టెండర్ వేశాక పట్టించుకోని ఎక్సయిజ్ శాఖ..**

టెండర్లు పూర్తి అయిన తర్వాత వైన్స్ షాపుల పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేస్తున్నారన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. నిబంధనల ప్రకారం సిట్టింగ్ రూములు, పరిశుభ్రత, అనుమతులపై కఠినంగా ఉండాల్సిన ఎక్సయిజ్ శాఖ, "అమ్ముకో దోచుకో" అన్న ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏనాడూ పర్యవేక్షణలో ప్రభావం చూపించలేదని సదరు వ్యక్తులు ఆవేదన చెందుతున్నారు.

**నకిలీ మందులతో ప్రజారోగ్యం, శాంతిభద్రతలపై ప్రభావం..**

వైన్స్ షాపుల నిర్వాహకుల డర్టీ వైన్స్ వల్ల, ఛీపు లిక్కర్ల గొడవతో మద్యం మత్తులో గొడవలు, అసాంఘిక కార్యకలాపాలు చెలరేగిపోతున్నాయి. మత్తులో బస్టాండు ఆవరణలోకి మహిళలు వెళ్లాలంటే నరకం చూడాల్సిందే. గృహిణులు, పిల్లలు ఉన్న కాలనీల్లో ఈ పరిస్థితి భయానకంగా మారుతోంది. ప్రజారోగ్యం, శాంతిభద్రతలను కాపాడాల్సిన యంత్రాంగం మౌనంగా ఉండడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మా కాలనీలలో మద్యం దుకాణాలోద్దంటూ రోడ్డు పైకి వస్తున్నారు.

**కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. మహిళా సంఘాలు..**

మార్కెట్‌లో నకిలీ మద్యం సేవించటం కారణంగా భర్తలతో తరచూ గొడవలు జరుగుతున్నాయని, జీవితాలు నాశనం అవుతున్నాయని, కొంతమంది మహిళా సంఘాలకు పిర్యాదు చేయటంతో మహిళా సంఘలు పెద్ద ఎత్తున మండిపడ్డాయి. తక్షణమే చర్యలు తీసుకోవాలని, నకిలీ మద్యం, మందులపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లేకపోతే ఈ 'డర్టీ వైన్ల దందా మరింత విస్తరించి అనేక ప్రాణాలను ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## కర్ణాటక భాషను కాపాడాలనే లక్ష్యంతో కర్ణాటక సేన చేస్తున్న కృషి అద్భుతం: అరవింద లింబావలి

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బెంగళూరు నగరంలోని ప్యాలెస్ గ్రౌండ్స్‌లో జరిగిన కర్ణాటక సేన 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో కర్ణాటక మాజీ మంత్రి, మహాదేవపూర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరవింద లింబావలి సమావేశంలో పాల్గొని ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. కన్నడ భాషను మరియు కర్ణాటక భాషను కాపాడాలనే లక్ష్యంతో కర్ణాటక సేన చేస్తున్న కృషి నిజంగా ప్రశంసనీయం. చాలా మంది కళాకారులను సత్కరించి ప్రోత్సహించారు. కన్నడను రక్షించడం మరియు అభివృద్ధి చేయడం కేవలం కొన్ని సంస్థల పని కాదు, ఇది కన్నడిగులుగా మనందరి విధి మరియు బాధ్యత. మనం మాతృభాష కాని వారితో కన్నడ మాట్లాడటానికి ప్రయత్నించాలి మరియు వారికి కన్నడ నేర్పించాలి మరియు మనం ప్రేమతో సంభాషించినప్పుడు, ప్రతి ఒక్కరూ కన్నడ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ విషయంలో, కన్నడ మరియు కర్ణాటకను రక్షించడానికి మనమందరం కలిసి రావాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, కర్ణాటక సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎం బసవరాజ్ పదుకొనే, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు కన్నడ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్‌తో పాటు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే

**వరంగల్, 18 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ నగర ఆధ్యాత్మిక ప్రతీకగా నిలిచిన భద్రకాళి దేవాలయంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని, అలాగే వరంగల్ నగరం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యంగా మౌలిక వసతులు, పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వేగవంతంగా ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే, కుడా చైర్మన్‌లకు వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, ఈ దర్శనం ప్రజల్లో సానుకూల స్పందనను రేపింది. నగర అభివృద్ధి పనులు మరింత ఊపందుకుంటాయని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ కే. రామకృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



**హన్మకొండ, 18 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

మేడారం జాతరకు వెళ్లేందుకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మార్గమధ్యంలో హనుమకొండ ఆర్ & బి గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్క అందించి సాదరంగా స్వాగతం పలికారు. అదేవిధంగా, వరంగల్ ఎన్‌ఐటీ గెస్ట్ హౌజ్‌కు చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావును కూడా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్క అందించి ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ సీపీ



**వరంగల్ । జనవరి 18, 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

మామూనూర్ నాల్గవ పటాలంలో పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నూతనంగా నిర్మించిన గృహ సముదాయం తో పాటు ఆధునిక సదుపాయాలతో కూడిన బ్యాడ్మింటన్ క్రీడా ఆడిటోరియాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ డీజీపీ బి. శివధర్ రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ డీజీపీకి పూలమొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలువురు ఉన్నతాధికారులు డీజీపీని కలిశారు. డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవితతో పాటు మామూనూర్ ఏసీపీ వెంకటేష్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. నూతనంగా నిర్మించిన గృహ సముదాయం వల్ల పోలీస్ అధికారులు, సిబ్బందికి మెరుగైన నివాస వసతులు అందుబాటులోకి రానుండగా, బ్యాడ్మింటన్ క్రీడా ఆడిటోరియం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందుతాయని అధికారులు పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా డీజీపీ తెలిపారు. ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ సంక్షేమానికి మరో కీలక అడుగుగా అధికారులు అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కార్తికేయ ఎంపిక

**హన్మకొండ, 18 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**



నారాయణపేటలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ ఖోఖో పోటీలుకు హనుమకొండ జిల్లా సోమిడి గ్రామంకు చెందిన యువ క్రీడాకారుడు రాజారపు కార్తికేయ యాదవ్ ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఖోఖో క్రీడలో చిన్ననాటి నుంచే ఆసక్తి కనబరిచిన కార్తికేయ, తన తండ్రి మరియు ఖోఖో కోచ్ అయిన రాజారపు రమేష్ పర్యవేక్షణలో కఠిన శిక్షణ పొందుతూ, ప్రతిభను నిరూపించుకున్నాడు. ఆ శిక్షణ ఫలితంగానే ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. కార్తికేయ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఎడిఫై స్కూల్ బాలాపూర్లో 9వ తరగతి చదువుతున్నాడు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ప్రాతినిధ్యం వహిస్తాడని ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్‌తో పాటు, ఎడిఫై పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ కార్తికేయను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఎదుగుతున్న కార్తికేయ ప్రస్థానం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, సరైన శిక్షణ, ప్రోత్సాహం లభిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని వారు పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# రాబోయే ఎన్నికల్లో అవినీతి పార్టీలతో పోరాడాలని ముఖ్యమంత్రి చంద్రు పిలుపు

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్రంలో 2026 ఎన్నికల సంవత్సరం కాబట్టి, రాష్ట్రంలో వేళ్లూనుకున్న అవినీతి పార్టీలకు వ్యతిరేకంగా పోరాడటానికి ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలందరూ రాష్ట్ర ప్రజలతో చేతులు కలపాలని, రాజకీయ రంగం నిజాయితీపరుల చేతుల్లోకి రావాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రు నగరంలోని ఒక ప్రైవేట్ హాల్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. "రాష్ట్రంలో రాబోయే గ్రేటర్ బెంగళూరు అథారిటీ, గ్రామపంచాయతీ, తాలూకా పంచాయతీ మరియు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో నిర్వహించలేకపోయాయి. రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, బిజెపి, మరియు జేడీఎస్ పార్టీలు రాజ్యాంగ వికేంద్రీకరణ సూత్రాన్ని పూర్తిగా దెబ్బతీశాయి. వారు రాజకీయ రంగాన్ని ప్రభావవంతమైన, అవినీతిపరులు మరియు దోపిడీదారులకు స్వర్గధామంగా పూర్తిగా మార్చారు. సామాన్యుడు ఏ కారణం చేతనైనా రాజకీయ రంగంలోకి ప్రవేశించలేని పరిస్థితిని సృష్టించిన అటువంటి సందిగ్ధంలో, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్రంలోని నిజాయితీపరులందరూ ఎన్నికల రాజకీయాల్లోకి దూకి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ఒక వేదికను సృష్టించింది. ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండి రాజకీయ రంగం నుండి సాంప్రదాయ అవినీతిపరులను తొలగించాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి చంద్రు పాల్గొన్న పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి హాజరైన పార్టీ జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి పృథ్వీ రెడ్డి మాట్లాడుతూ, "ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీగా ఆవిర్భవించి, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో సంస్థాగతంగా బలంగా ఉంది, అరవింద్ కేజ్రీవాల్ కలను నెరవేరుస్తోంది. ఉత్తరప్రదేశ్, గోవా, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఇది ఇప్పటికే గణనీయమైన విజయాలు సాధిస్తోంది. రాష్ట్రంలో కూడా పార్టీని నడిపించడానికి వేలాది మంది కార్యకర్తల బృందం ఉంది. భవిష్యత్తులో, పార్టీ అధికార సారథ్యం కూడా చేపడుతుంది." అని అన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం గుండప్ప మాట్లాడుతూ, "పార్టీ అన్ని జిల్లాల్లోని ప్రజల ఆకాంక్షలతో సంస్థాగతంగా మరియు సంస్థాగతంగా పనిచేస్తోంది. రాబోయే ఎన్నికల సంవత్సరంలో పార్టీ గణనీయమైన విజయాలు సాధిస్తుంది. వేదిక ఇప్పటికే పూర్తిగా సిద్ధంగా ఉంది మరియు నిజాయితీపరులైన నాయకులు, దేశభక్తులు మరియు సమాజంలోని అన్ని వర్గాల కార్యకర్తలు మాతో చేతులు కలపాలి." అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సంచిత్ సహవానీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ శర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు అర్జున్ హలగి గౌడ, బసవరాజ్ ముదిగవ్దర్, డాక్టర్ సతీష్ కుమార్, రాష్ట్ర కోశాధికారి ప్రకాష్ నదుంగడి, ప్రచార కమిటీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రావు మరియు అనేక మంది నాయకులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి నాయకులు,కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.




## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలపై వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి వినతి

**ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తాన్న ఎమ్మెల్యే**



**హనుమకొండ, 18 జనవరి 2026 (జై భీమ్ న్యూస్):**

ఎన్‌హెచ్‌ఎం (నేషనల్ హెల్త్ మిషన్) జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. జీతాలు సకాలంలో అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 78 క్యాడర్లలో సుమారు 17 వేల మంది ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ఆరోగ్య సేవలందిస్తూ పనిచేస్తున్నారని, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థకు కీలకంగా సేవలందిస్తున్నప్పటికీ ఇప్పటికీ కాంట్రాక్ట్ విధానంలోనే కొనసాగుతున్నామని తెలిపారు. కరోనా వంటి సంక్షోభ కాలంలో కూడా ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించిన తమను ప్రభుత్వం గుర్తించి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి వచ్చినట్లు పేర్కొంటూ, వచ్చే నెలలో ముఖ్యమంత్రి గారితో నేరుగా మాట్లాడి జీతాల విడుదలతో పాటు రెగ్యులరైజేషన్ అంశంపై కూడా ప్రభుత్వ స్థాయిలో చర్చించి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు డాక్టర్ మహేందర్ రావు, పుట్ట మహమ్మద్, రుక్మిద్దీన్, మొగిలి నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు మల్లికార్జున స్వామిని ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి దర్శించుకొని,ప్రత్యేక పూజలు, నిర్వహించి,మొక్కలు చెల్లించుకున్నారు.ఐనవోలు గ్రామ సర్పంచ్ గడ్డం రఘు వంశీ,పాలక మండలి రాకేష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ...ఓరుగల్లు ఒక గొప్ప శైవ క్షేత్రమని ఆ పరమ శివుడి వివిధ రూపాల్లో మనకు దర్శనమిస్తూ వారి అనుగ్రహాన్ని మనకు అందిస్తాడు.ఐనవోలు మల్లికార్జున స్వామి ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు అని రైతులు తాము పండించిన పంట చేతికొచ్చిన తర్వాత అయినవోలు మల్లికార్జున స్వామికి మొక్కలు చెల్లించుకోవడం ఆనవాయితీ అన్నారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణలో సంస్కృతిక పునరుజ్జీవనం కొనసాగిందని, మన పండగలకు, ఉత్సవాలకు, జాతులకు ప్రాధాన్యత పెరిగిందన్నారు.స్వాభిమానం, స్వపాలన, సుపరిపాలన సాగిందని, మళ్ళీ అలాంటి పాలన రావాలని ప్రజలంతా ఆ మల్లన్న స్వామిని ప్రార్థిస్తున్నారని, పట్నాలు వేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి తో పాటు గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, కిషన్, దేవయ్య, శ్రీను, రవీందర్ రెడ్డి, జగన్ రెడ్డి, వంశీ,గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల కుమార్, కార్యదర్శి అశోక్,దూపెల్లి రాజు, లక్ష్మణ్ గౌడ్, చింత అశోక్, కొత్తూరి రాజు, అడ్డగూడి సతీష్, తండ వెంకన్న, పుల్యాల రాజిరెడ్డి జ్యోతి, విష్ణువర్ధన్, రవి, చిరంజీవి, రాజు, రాజకుమార్, చందు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా కథనాల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్న మంత్రి భట్టి విక్రమార్క

**నైనీ బొగ్గు గని మైనింగ్ టెండర్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన భట్టి**
**కొత్తగా టెండర్లు పిలవాలని సింగరేణి యాజమాన్యానికి ఆదేశం**
**తనపై వచ్చిన ఆరోపణలు కట్టుకథలని తీవ్రంగా ఖండన**
**దివంగత నేత వైఎస్‌తో ఉన్న స్నేహం వల్లే కొందరు టార్గెట్ చేస్తున్నారని వ్యాఖ్య**
**టెండర్ నిబంధనలు సింగరేణి నిర్ణయిస్తుందని, మంత్రి కాదని స్పష్టీకరణ**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. నైనీ కోల్ బ్లాక్ మైనింగ్ టెండర్‌ను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (రాజజూ) యాజమాన్యాన్ని ఆదేశించినట్లు ఆదివారం ప్రకటించారు. ప్రభుత్వ రంగ సంస్థలకు కేంద్రం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే కొత్తగా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్ ప్రక్రియలో తన పాత్ర ఉందంటూ ఒక తెలుగు టీవీ ఛానెల్, పత్రికలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటి కట్టుకథలు ప్రచురించారని ఆరోపించారు. ఇంకా ఎవరూ పాల్గొనని టెండర్ విషయంలో తమను ఎలా నిందిస్తారని కంపెనీ యాజమాన్యం తన దృష్టికి తెచ్చిందని వివరించారు. టెండర్ నిబంధనలను రూపొందించేది సింగరేణి యాజమాన్యమే తప్ప మంత్రి కాదన్న కనీస అవగాహన కూడా లేకుండా కథనాలు రాశారని విమర్శించారు. కాగా, ఒడిశాలోని నైనీ బొగ్గు గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ దాదాపు దశాబ్దం క్రితం సింగరేణికి కేటాయించింది. గతేడాది ఏప్రిల్‌లో ఈ గనిలో బొగ్గు ఉత్పత్తిని భట్టి విక్రమార్క ప్రారంభించారు. సింగరేణి చరిత్రలో తెలంగాణ వెలుపల ఉత్పత్తి ప్రారంభించిన తొలి గని ఇదే కావడం గమనార్హం.

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ పర్యవేక్షణకు యువ ఐపీఎస్ ఆఫీసర్లు!

**హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై**
**రేవంత్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**
**కీలకమైన ట్రాఫిక్ విభాగాల్లోకి యువ ఐపీఎస్ అధికారుల నియామకం**
**సైబర్ క్రైమ్, డ్రగ్స్‌తో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యం**
**హైదరాబాద్, సైబరాబాద్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లలో భారీ మార్పులు**
**అక్రమ ఇసుక రవాణా నిరోధానికి విజిలెన్స్ డీఐజీగా అభిషేక్ మహంతి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల బలోపేతంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా, నగరవాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో పలువురు యువ ఐపీఎస్ అధికారులను కీలక స్థానాల్లో నియమించింది. ఈ బదిలీలపై తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి ఆదివారం మాట్లాడుతూ.. "నగర పాలనను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటి. అందులో భాగంగానే నగరవాసుల ట్రాఫిక్ సమస్యలకు దీర్ఘకాలిక, స్థిరమైన పరిష్కారాలు కనుగొనడమే లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టాం" అని తెలిపారు. క్షేత్రస్థాయిలో మంచి పనితీరు కనబరిచిన యువ, డైనమిక్ ఐపీఎస్ అధికారులకు ట్రాఫిక్ విభాగంలో కీలక బాధ్యతలు అప్పగించినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలని రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని డీజీపీ గుర్తుచేశారు. ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, ఇప్పుడు ట్రాఫిక్ నియంత్రణ, అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించామని ఆయన పేర్కొన్నారు. ఈ బదిలీలతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండతో పాటు కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థను బలోపేతం చేయనున్నారు. కొత్తగూడెం అదనపు ఎస్పీగా పనిచేసిన అవినాశ్ కుమార్‌ను హైదరాబాద్ ట్రాఫిక్-× డీసీపీగా, ఉట్నూర్ అదనపు ఎస్పీగా ఉన్న కాజల్‌ను ట్రాఫిక్-×× డీసీపీగా నియమించారు. అదేవిధంగా జి. చందన దీప్తిని ఫ్యూచర్ సిటీ అదనపు కమిషనర్‌గా (అడ్మిన్ & ట్రాఫిక్), అభిషేక్ మహంతిని రాష్ట్రవ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా నియమించారు.

## తిరుమల కొండకు బండ్ల గణేశ్ పాదయాత్ర

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ తిరుమలకు పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. వైసీపీ హయాంలో చంద్రబాబు అరెస్టైన సందర్భంలో శ్రీనివాసుడికి మొక్కుకున్నానని, తాజాగా ఈ మొక్కు చెల్లించుకోవడానికి సంకల్ప యాత్ర చేపడుతున్నానని వివరించారు. 'నా గడప నుంచి నీ కొండ దాకా పాదయాత్ర' చేస్తానని తిరుమల వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్నానని ఆయన గుర్తుచేసుకున్నారు. రేపు (సోమవారం) ఉదయం 9 గంటలకు షాద్ నగర్ లోని తన నివాసం నుంచి పాదయాత్ర ప్రారంభిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బండ్ల గణేశ్ మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. 'దేశం గర్వించే దార్శనికుడు చంద్రబాబుపై అభాండాలు తొలగిపోవాలని.. జైలు నుంచి ఆయన బయటకు రావాలని సుప్రీంకోర్టు గడపపై నిలుచుని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించా. తిరుమలకు పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నా. చంద్రబాబు మళ్లీ పూర్వ వైభవాన్ని సాధించుకున్నారు. ఇటీవలే ఆయనపై కేసులన్నీ కొట్టేశారు. దీంతో నా మనసు కుదుటపడింది. నా కుటుంబం మొక్కు గుర్తుతెచ్చుకుంది. ఇంకా నా గడప నన్ను అడుగుతోంది మొక్కు తీర్చుకోమని. శేషాచలం కొండ పిలుస్తోంది వచ్చి దర్శించుకోమని. అందుకే అమ్మానాన్నల ఆశీర్వాదాలతో షాద్‌నగర్‌లోని మా ఇంటి గడప ముందు కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభిస్తాను.


## హైదరాబాద్ ఫిల్మ్ నగర్ లో పల్టీలు కొట్టిన కారు!

**హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లో బోల్తా పడిన కారు**
**అధిక వేగమే ప్రమాదానికి కారణమని అంచనా**
**సీసీటీవీ కెమెరాల్లో రికార్డయిన ప్రమాద దృశ్యాలు**
**ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**
**ప్రమాద సమయంలో కారులో ఎంతమంది ఉన్నారనేది అస్పష్టం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్‌లోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన ఫిల్మ్ నగర్‌లో ఓ కారు బీభత్సం సృష్టించింది. అధిక వేగంతో దూసుకొచ్చిన ఆ కారు, అదుపుతప్పి రోడ్డుపైనే బోల్తా పడింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ కావడంతో వెలుగులోకి వచ్చాయి. వివరాల్లోకి వెళితే, ఫిల్మ్ నగర్ ప్రధాన రహదారిపై ఓ కారు అత్యంత వేగంగా ప్రయాణిస్తోంది. వేగం అదుపు చేయలేని స్థితికి చేరడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో కారు రోడ్డుపైనే పల్టీలు కొడుతూ తలకిందులుగా పడిపోయింది. ఈ ప్రమాద దృశ్యాలు చూస్తే వేగం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఎంతమంది ప్రయాణిస్తున్నారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. వారికి తగిలిన గాయాల వివరాలు కూడా తెలియాల్సి ఉంది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఫిల్మ్ నగర్‌లో ఈ ప్రమాదం జరగడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.





# సునీల్ తో తన స్నేహం గురించి రవితేజ ఆసక్తికర వ్యాఖ్యలు

మాస్ మహారాజా రవితేజ, కామెడీ కింగ్ సునీల్ కాంబినేషన్ ఎప్పుడూ ఫన్ ఫుల్ గా ఉంటుంది. ఇద్దరి మధ్య స్నేహం కూడా సినిమాలకు అతీతంగా ఉంటుంది. తాజాగా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సక్సెస్ మీట్‌లో రవితేజ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. "నాది, సునీల్ ది విపరీతమైన వెటకారంతో కూడిన ఫ్రెండ్‌షిప్... మా అమ్మ, సునీల్ వాళ్ల అమ్మ కూడా బెస్ట్ ఫ్రెండ్స్. ఒక రకంగా చెప్పాలంటే వాళ్ల వెటకారాలే మాకు వచ్చినట్లు ఉన్నాయి" అని చెప్పారు. 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా ఈ నెల 12న సంక్రాంతి సందర్భంగా రిలీజ్ అయింది. డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా, సునీల్, సత్య, వెన్నెల కిశోర్ వంటి కామెడియన్స్‌తో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చింది. ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంది. రవితేజ చాలా కాలం తర్వాత ఒక సాలిడ్ హిట్ అందుకున్నాడని అభిమానులు సంతోషిస్తున్నారు. సంక్రాంతి రేసులో కొంత ఆలస్యంగా ప్రేక్షకుల ముందుకొచ్చినా, బలమైన మౌత్ టాక్‌తో శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి' సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథనం, స్వచ్ఛమైన కామెడీ ఈ సినిమాకు ప్రధాన బలంగా మారాయి. మొదట పరిమిత థియేటర్లలో విడుదలైనప్పటికీ, రోజురోజుకు పెరుగుతున్న డిమాండ్ తో స్క్రీన్ల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. దీంతో ఈ చిత్రం సంక్రాంతి సక్సెస్ మూవీగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో హీరో శర్వానంద్ మాట్లాడుతూ, చాలా కాలంగా ఎదురుచూస్తున్న పెద్ద హిట్‌ను ఈ సినిమా ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. మంచి కంటెంట్ ఉంటే విడుదల తేదీ ప్రభావం ఉండదని ఈ సినిమా నిరూపించిందన్నారు. దర్శకుడు రామ్ అబ్బరాజు పనితీరును ప్రశంసించిన ఆయన, నరేశ్ పాత్రకు వస్తున్న స్పందన ప్రత్యేకమని తెలిపారు. సంక్రాంతి సీజన్ తనకు కలిసొస్తుందని అన్నారు. ఇకపై ప్రతి సంక్రాంతికి ఒక సినిమా స్లాట్ రిజర్వ్ చేసుకోవాలని నవ్వుతూ అన్నారు. నిర్మాత దిల్ రాజు కూడా ఈ చిత్రం మరింత పెద్ద విజయం సాధిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. పండుగ చివర్లో విడుదల కావడంతో స్క్రీన్లు తక్కువగా దొరికాయని... ఇప్పుడు థియేటర్లు పెరిగుతున్నాయని చెప్పారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ సినిమాలో సంయుక్త మేనన్, సాక్షి వైద్య కథానాయికలుగా నటించగా... నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# ఎంతో ఎదురుచూస్తున్న పెద్ద హిట్‌ను ఈ సినిమా ఇచ్చింది: శర్వానంద్



సంక్రాంతి రేసులో కొంత ఆలస్యంగా ప్రేక్షకుల ముందుకొచ్చినా, బలమైన మౌత్ టాక్‌తో శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి' సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథనం, స్వచ్ఛమైన కామెడీ ఈ సినిమాకు ప్రధాన బలంగా మారాయి. మొదట పరిమిత థియేటర్లలో విడుదలైనప్పటికీ, రోజురోజుకు పెరుగుతున్న డిమాండ్ తో స్క్రీన్ల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. దీంతో ఈ చిత్రం సంక్రాంతి సక్సెస్ మూవీగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో హీరో శర్వానంద్ మాట్లాడుతూ, చాలా కాలంగా ఎదురుచూస్తున్న పెద్ద హిట్‌ను ఈ సినిమా ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. మంచి కంటెంట్ ఉంటే విడుదల తేదీ ప్రభావం ఉండదని ఈ సినిమా నిరూపించిందన్నారు. దర్శకుడు రామ్ అబ్బరాజు పనితీరును ప్రశంసించిన ఆయన, నరేశ్ పాత్రకు వస్తున్న స్పందన ప్రత్యేకమని తెలిపారు. సంక్రాంతి సీజన్ తనకు కలిసొస్తుందని అన్నారు. ఇకపై ప్రతి సంక్రాంతికి ఒక సినిమా స్లాట్ రిజర్వ్ చేసుకోవాలని నవ్వుతూ అన్నారు. నిర్మాత దిల్ రాజు కూడా ఈ చిత్రం మరింత పెద్ద విజయం సాధిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. పండుగ చివర్లో విడుదల కావడంతో స్క్రీన్లు తక్కువగా దొరికాయని... ఇప్పుడు థియేటర్లు పెరిగుతున్నాయని చెప్పారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ సినిమాలో సంయుక్త మేనన్, సాక్షి వైద్య కథానాయికలుగా నటించగా... నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



# నా నెక్స్ట్ టార్గెట్ అదే: నటి ప్రగతి

**ఇప్పటికే పవర్‌లిఫ్టింగ్‌లో ఇండియా జెర్సీతో నాలుగు పతకాలు కైవసం**
**కామన్వెల్త్ గేమ్స్‌లో పాల్గొని దేశానికి పతకాలు సాధించడమే తదుపరి లక్ష్యమన్న ప్రగతి**
**పెళ్లి బంధం నిలవాలంటే గౌరవం, నమ్మకం, అవగాహన ముఖ్యం అని వెల్లడి**
**సోషల్ మీడియా ట్రోలింగ్‌ను అస్సలు పట్టించుకోనని స్పష్టీకరణ**

తెలుగు చిత్ర పరిశ్రమలో క్యారెక్టర్ ఆర్టిస్టుగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నటి ప్రగతి, తాజాగా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితం గురించి అనేక ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తెలుగు తెరపై అమ్మగా, అత్తగా, వదినగా ఎన్నో విభిన్న పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రగతి, ఇప్పుడు సరికొత్త లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. వెండితెరపై నటిగా రాణిస్తూనే, పవర్‌లిఫ్టింగ్ క్రీడలో జాతీయ స్థాయిలో సత్తా చాటిన ఆమె, ఇప్పుడు తన దృష్టిని అంతర్జాతీయ వేదికపై నిలిపారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పాల్గొని భారతదేశానికి మరిన్ని పతకాలు సాధించడమే తన తదుపరి లక్ష్యమని ఆమె ధీమాగా ప్రకటించారు. అంతేకాదు, వైవాహిక బంధం నిలబడాలంటే ఉండాల్సిన మూడు ముఖ్యమైన సూత్రాల గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జీవితంలో ఎదురైన ఒడిదొడుకులను అధిగమించడంలో ఫిట్‌నెస్ తనకు ఎంతగానో తోడ్పడిందని ప్రగతి వివరించారు. గత 15 ఏళ్లుగా ఫిట్‌నెస్‌పై దృష్టి సారించిన తాను, కొత్తగా ఏదైనా సాధించాలనే తపనతో పవర్‌లిఫ్టింగ్ రంగంలోకి అడుగుపెట్టినట్లు తెలిపారు. పట్టుదలతో శ్రమించి ఇండియా జెర్సీ ధరించి నాలుగు పతకాలు గెలవడం తనలో ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసిందని ఆనందం వ్యక్తం చేశారు. సినిమాలపై తనకున్న ప్రేమను చాటుతూ, చివరి శ్వాస వరకు సెట్‌లోనే ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అయితే, కెరీర్ ప్రారంభంలో తనను కొన్ని మూస పాత్రలకే పరిమితం చేశారని (ట్రాప్ చేశారని) ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలో తనకు నచ్చని పనులు చేయమని కొందరు ఒత్తిడి తెచ్చినప్పుడు ఎదుర్కొన్న మానసిక వేదనను కూడా ఆమె గుర్తుచేసుకున్నారు. సోషల్ మీడియాలో వచ్చే నెగిటివ్ కామెంట్లు, ట్రోలింగ్‌పై కూడా ప్రగతి ఘాటుగా స్పందించారు. "ముఖం చూపించే ధైర్యం లేని వారు చేసే విమర్శలను అస్సలు పట్టించుకోను" అని తేల్చి చెప్పారు. విజయవంతమైన పెళ్లి బంధానికి గౌరవం, నమ్మకం, అవగాహన అనే మూడు స్తంభాలు చాలా అవసరమని ప్రగతి స్పష్టం చేశారు. భాగస్వాముల మధ్య పరస్పర గౌరవం లేనప్పుడు, ఒకరినొకరు తక్కువ చేసి చూసుకున్నప్పుడు ఆ బంధం బలహీనపడుతుందని అన్నారు. అదేవిధంగా, నమ్మకం లేని చోట ఏ బంధమూ నిలవదని, అనుమానాలతో జీవించడం అర్థరహితమని అభిప్రాయపడ్డారు. ఒకరి ఆలోచనలను మరొకరు అర్థం చేసుకునే గుణం కూడా అంతే ముఖ్యమని, ఈ మూడు లేని పెళ్లి కేవలం పేరుకే ఉంటుందని, అందులో ఎలాంటి సంతోషం ఉండదని ఆమె తేల్చి చెప్పారు. చాలా మంది మహిళలు కుటుంబం కోసం, ఇతరుల కోసం ఎన్నో త్యాగాలు చేస్తుంటారని, కానీ ఆ క్రమంలో తమను తాము కోల్పోకూడదని ప్రగతి హితవు పలికారు. "మన జీవితానికి మనమే హీరోలం" అని ప్రతి ఒక్కరూ నమ్మాలని, సొంత గుర్తింపును కాపాడుకోవాలని సూచించారు. ఒక బంధంలో మనశ్శాంతి లేనప్పుడు, నిరంతరం ఇబ్బందులు ఎదురవుతున్నప్పుడు ఆ బంధం నుంచి బయటకు వచ్చి ఆత్మగౌరవంతో బతకడంలో తప్పు లేదని ఆమె ధైర్యంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మొత్తం మీద, ప్రగతి పంచుకున్న విషయాలు కేవలం ఓ నటి వ్యక్తిగత అనుభవాలుగానే కాకుండా, ఎందరో మహిళలకు ఆత్మవిశ్వాసం, స్ఫూర్తినిచ్చేలా ఉన్నాయి.